

# అంబరాన్ని అంటిన మహిళా దినోత్సవ వేడుకలు

**శామ్, మార్చి10(కెరటం ప్రతినిధి)**

ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అద్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసి కొల్లు పద్మ ఆధ్వర్యంలో శ్రీనగర్ అంగన్వాడీ సెంటర్‌లో మహిళా దినోత్సవం సందర్భంగా అంగరంగ వైభవంగా ఆడి పాడి మైమరిచారు. మహిళలకు కుర్చీలాట, కబడ్డీ, తాడు లాగుడు మొదలగు ఆటల పోటీలు పెట్టి గిఫ్ట్‌లను అందించారు. వివిధ రకాలుగా సేవలు అందించిన మహిళల్ని, గ్రామంలో ఉండే సీనియర్ సిటిజన్స్‌ని గౌరవించి సత్కరించారు. అనంతరం కొల్లు పద్మ మాట్లాడుతూ స్త్రీ ఒక తల్లి గా తొమ్మిది నెలలు మోసి మరో ప్రాణిని ఈ లోకంలోకి తేవడానికి తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పేగు బంధాన్ని పంచుతుందని, ఒక అక్కగా ప్రేమా అనురాగాలు పంచుతూ ఒక చెల్లిగా స్నేహంతో చిలిపి పనులు నేర్పుతూ ఒక బార్యగా తన సర్వస్వం అర్పిస్తుందని తెలిపారు. ఇంటిని చక్కదిద్దుకుంటూ బయట మగవారికి దీటుగా



ఆకాశంలో సగం అంటూ ప్రతి పనిలో చక్రం తిప్పుతూ అలుపనేది లేకుండా చేసేదే ఆడది అని, కరోనా వైరస్ లాక్‌డౌన్ టైంలో ప్రతి క్షణం ప్రజల ఆయురారోగ్యాల కోసం కష్ట పడిన లక్ష్మీదేవిపల్లి మండలం పాల్వంచ ప్రాజెక్టు సీడీపీఓ కనకదుర్గని, సూపర్వైజర్ రమణ, గ్రామ దీపిక జంగం విజయ, ఏఎన్ఎమ్‌లను, ఆశా వర్కర్లను, శ్రీనగర్ గ్రామ పంచాయతీ మహిళా పారిశుద్ధ్య కార్మికులు జయ, తార, పూర్ణ, అంగన్వాడీ టీచర్ల ను, ఆయ మ్మలను, సన్మా నించడం ఒక మహిళగా చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఈ కార్యక్ర మంలో ఐసీడీఎస్ సీడీపీఓ కనకదుర్గ, అంగన్వాడీ సూపర్వైజర్ రమణ, ఏఎన్ఎమ్ శాంతిప్రియ, గ్రామ దీపిక జంగం విజయ, ధనలక్ష్మి, అంగన్వాడీ టీచర్ల యూనియన్ లీడర్ మారబోయిన పద్మ, అంగన్వాడీ టీచర్లు పుష్ప, అంజలి, చిన్నాదేవి, విజయలక్ష్మి, పద్మ, ఆయమ్మలు మణి, పద్మ, మల్లమ్మ, రాంబాయి, ఆశాలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



కబడ్డీలో గెలిచిన ఐసీడీఎస్ సీడీపీఓ కనకదుర్గ టీం



తాడు గుంజుడు ఆటలో గెలిచిన సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ టీం






## సావిత్రిబాయి పూలేకి ఘన నివాళి

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

**శామ్, మార్చి10(కెరటం ప్రతినిధి)**

దేశ తొలి మహిళా ఉపాద్యాయురాలు,సంఘసంస్కర్త సావిత్రిభాయి పూలే గారి వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని పార్టీ కార్యాలయం ఎదుట ఆమె చిత్రపటానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడుతూ కుల,మత భేదాలకు అతీతంగా ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని నమ్మిన సావిత్రిభాయి పూలే భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటిగా బాలికల పాఠశాలను ప్రారంభించిదన్నారు. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం ఉద్యమకారిణి అని కొనియాడారు. స్త్రీలను చైతన్య పరచడానికి 1852లో మహిళా సేవ మండల్ అనే సంఘాన్ని స్థాపించారని నేటి యువత ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వంగా రవిశంకర్,చెనిగారపు నిరంజన్ కుమార్,గుడివాడ రాజేందర్, తటిపాముల హరికృష్ణ,సందేల సందీప్,గోవింద్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణహిత నగరాన్ని నిర్మాంచాలనే..

**సవాలును స్వీకరించిన బాచుపల్లి ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు**

**హైదరాబాద్, మార్చి10(కెరటం ప్రతినిధి)**

ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ బాచుపల్లికి చెందిన ఐబిడిపి1 విద్యార్థులు తమ గ్రూప్ 4 ప్రాజెక్ట్ కోసం ఐదు పర్యావరణహితమైన వినూత్న ఉత్పత్తులను సృష్టించారు, పట్టణ సమాజాలకు మరింత మెరుగైన భవిష్యత్తును సృష్టించేందుకు వారు తమ అంకితభావాన్ని ప్రదర్శించారు. విద్యార్థుల యొక్క అభిరుచి మరియు నెలల ప్రణాళిక ఫలితంగా "పర్యావరణహిత నగరాలు" – "ది సస్టెయి నబుల్ సిటీస్" అనే థీమ్‌తో అసాధారణమైన ప్రాజెక్ట్‌లను రూపొందించారు. గ్రూప్ 4 ప్రాజెక్ట్ విద్యార్థులు వారి విద్యా పరిజ్ఞానం మరియు సహకారం, పరిశీలనాత్మక ఆలోచనల ద్వారా స్థిరమైన భవిష్యత్తును సృష్టించడానికి అవసరమైన నైపు ణ్యాల ను అభివృద్ధి చేయడానికి వీలు కల్పిస్తుంది. ఈ సంవత్సరం పర్యావరణ హిత నగరాల థీమ్‌తో, ఇంటర్నేషనల్ బాకలారియేట్ డిప్లొమా ప్రోగ్రామ్ (ఐబిడిపి) కింద సమాజంలో పర్యావరణ స్పృహతో కూడిన పట్టణ ప్రణాళిక ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది.

## టెక్నాలజీ ప్రొఫెషనల్స్ కోసం రూ.3 కోట్ల విలువైన డీప్‌టెక్ స్కాలర్‌షిప్ ప్రకటించిన టాలెంట్‌స్ప్రింట్

**హైదరాబాద్, మార్చి10(కెరటం ప్రతినిధి)**

టెక్నాలజీ ప్రొఫెషనల్స్ కోసం ట్రాన్స్‌ఫార్మేషనల్ డీప్‌టెక్ లెర్నింగ్ ప్రోగ్రామ్‌లను అందించే గ్లోబల్ ఎడ్‌టెక్ కంపెనీ అయిన టాలెంట్‌స్ప్రింట్, ఆధునిక ఉద్యోగులలో నైపుణ్యాలు పెంచే అవసరాన్ని పరిష్కరించడానికి డీప్‌టెక్ స్కాలర్‌షిప్‌లను ప్రకటించింది. 19 డొమైన్‌లు / స్పెషలైజేషన్ ప్రాంతాలలో రూ.3 కోట్ల విలువైన 500 స్కాలర్‌షిప్‌లను అందించడం ద్వారా వైవిధ్యాన్ని, ప్రతిభను ప్రోత్సహించడానికి మరియు ప్రతి ఒక్కరికీ అవకాశాలను అందించడానికి టెక్నాలజీ ప్రొఫెషనల్స్‌ను ప్రోత్సహించాలనేది టాలెంట్‌స్ప్రింట్ యొక్క లక్ష్యం. తమ కెరీర్‌ను పునఃప్రారంభించాలనుకుంటున్న / రీబూట్ చేయాలనుకుంటున్న మహిళలకు మరియు స్టార్టప్‌లు, డిఫెన్స్, అకాడెమియా వంటి కేటగిరీల నిపుణులు మరియు వికలాంగులకు ప్రత్యేక స్కాలర్‌షిప్‌ల ద్వారా అదనపు ఆర్థిక సహాయం అందించబడుతుంది. కార్పొరేట్ ప్రపంచం అనేది నిరంతరం అభివృద్ధి చెందుతుంటుంది మరియు అలాంటి డైనమిక్ సమయాల్లో కీలక ప్రభావాన్ని కలిగించడానికి వ్యక్తులు భవిష్యత్తు ప్రణాళికకు సంబంధించిన నైపుణ్యాలను కలిగివుండాలి. వ్యాపారాల విజయం అనేది కేవలం సమర్థుల మనుగడపైనే కాకుండా అత్యంత అనుకూలమైన వారి మనుగడపై ఆధారపడి ఉంటుంది. సాంప్రదాయిక విద్యా కార్యక్రమాలు థియరీని మాత్రమే బోధించగలవు.